# ఐపిఎల్ టికెట్ల కుంభకోణంపై ఉన్నత స్థాయి విచారణ చేయాలి




**ప్రజాపక్షం/వరంగల్:** ఐపిఎల్ మ్యాచ్ టికెట్ల విక్రయాలల జరుగుతున్న కుంభకోణంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కు సుధీర్ డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ శివనగర్‌లోని తమ్మెర భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు గతంలో ఉప్పల్ స్టేడియంలో

తరువాయి 5లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 25 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


### లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నమోదులో

## జిల్లా మొదటి స్థానంలో నిలవాలి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ నమోదులో జనగామ జిల్లా మొదటిస్థానంలో నిలవాలని, వందశాతం ఓటింగ్ జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం స్థానిక బస్టాండ్ కూడలిలో స్వీప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటరు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం పండుగ వాతావరణంలో ఓటర్లందరు తమ ఓటును వేయాలని, పోలింగ్ శాతం పెంపొందించడం కోసం జిల్లాలో అన్ని గ్రామాలలో ఓటు హక్కుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమని దాన్ని సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డీపీవో వినోద్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు, పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలలో

## మౌలిక వసతులకు నిధులు మంజూరు

**ప్రజాపక్షం/మహా ముత్తారం :** అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహా ముత్తారం మండలం ఆంజనేయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనులను పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 9 రకాల పనులు చేపట్టడానికి అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. చేపట్టనున్న పనుల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో ఫ్లోరింగ్, మంచినీరు, రూఫ్ లీక్, విద్యుత్, వైట్ వాష్ తదితర పనులు చేపట్టేందుకు 3.64 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాల మరమ్మతులు నిర్వహణలో బ్రాండెడ్ వస్తువులు మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అనంతరం రాజు గృహాన్ని సందర్శించి మంచి నీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సరిపడా నీళ్లు వస్తున్నాయా లేదా ప్రతిరోజు ఎన్నిసార్లు నీళ్లు ఇస్తున్నారని, నీళ్ల త్రాగడానికి ఉపయోగ పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య వచ్చి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన పక్షంలో పాఠశాలలోని బోరు ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అంతకు ముందు మహాముత్తారం గ్రామంలోని దండిగ సమ్మక్క, లింగం పల్లి కమల గృహాలను సందర్శించి మంచినీటి సరఫరా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, ఇంచార్జి ఎంపీడీవో, శ్రీనివాస్, పీఆర్ డిఈ శేషగిరిరావు ఏఈ రమేష్ బాబు పాల్గొన్నారు.



### నిమ్మగూడెం, ఆజాంనగర్

## రహదారి పనుల పరిష్కారానికి చర్యలు



కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమనగర్ వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండల పరిధిలోని నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపుల భూమి అవసరం ఉందని అన్నారు. రెండు వైపుల భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవసరమైన భూ ప్రతి పాదనలతో పాటు రైతుల వివరాలు అందచేయాలని తెలిపారు. ఆర్అండ్‌బి, రెవెన్యూ, కాంట్రాక్టర్ సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజా అవసరాల దృష్ట్యా రహదారి నిర్మాణానికి అవసరమైన భూమికి ఆయా రైతులకు పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రహదారి నిర్మాణంలో అవసరమైన చోట వంతెనలు నిర్మించాలని అన్నారు. మిరాజ్ పేట నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి హద్దులు నిర్ణయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### పోరిక బలరాంనాయక్‌ను

## భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. మండలంలోని నల్లగుంట, రామాంజపూర్ గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో మంత్రి సీతక్క సమావేశమై మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులే పని కల్పిస్తుందని మరల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడంతో పాటు గతంలో మాదిరిగానే పనిముట్లు అదిస్తామని ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ. 400 అందిస్తామని మంత్రి అన్నారు. మహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతి ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్‌గాంధీ లక్ష్యమని, బలరాంనాయక్‌కు తోడుగా నిలిచి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి

**ప్రజాపక్షం/గీసుకొండ:** మోసపూరిత హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే సత్తా ఆ ప్రభుత్వానికి లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 15వ డివిజన్‌లోని గొర్రెకుంట గ్రామంలో బీఆర్‌ఎస కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఒకసారి మోసపోతే అది నాయకుల తప్పు అవుతుందని.. రెండోసారి మోసపోతే అది వందకు వంద శాతం ప్రజలదే తప్పు అవుతుందన్నారు. అందుకే రెండోసారి మోసపోదామా అని ఈ సందర్భంగా ప్రజలను ప్రశ్నించారు. మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికలోల బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గబ్బెట వెంకటయ్య కుటుంబానికి బుదవారం ఎస్ ఆర్ ఆర్ గ్రూప్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యం, 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు చిర్ర రవి, గాడి పెల్లి సారయ్య,యాకూబ్ రెడ్డి,అమ్మిరెడ్డి, చిర్ర వేణు,కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి: ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని మైలారం గ్రామపంచాయతీ శివారులోనీ నూతనంగా ప్రారంభించిన పెట్రోల్ బంక్ సమీపం పరకాల భూపాలపల్లి జాతీయ రహదారిపై మంగళవారం మండల కేంద్రానికి చెందిన కొలిపాక రాజు,మల్యాల అనిల్, కేంబర్తి భానుచందర్ లు రోజు వారి కూలి పనుల్లో భాగంగా రేగొండ మండలంలో సుతారి పని ముగించుకుని స్వగ్రామానికి వస్తున్న క్రమంలో ముందు నుండి వెళ్తున్న టాటా ఏసీ వెనుక వైపు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కొలిపాక రాజు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. 108 కు సమాచారం అందించి హుటాహుటినా చికిత్స నిమిత్తం ములుగు సివిల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ మచ్చ సాంబమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల ఎన్నికల ఇన్చార్జి గుడిపూడి గోపాల్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గ్రామ పార్టీ ఇంచార్జి ల సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా నేడు తొర్రూర్ లో జరిగే నియోజకవర్గ బహిరంగ సభ కు వివిధ గ్రామాల నుండి భారీ కార్యకర్తలను తరలించి సభను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ అధ్యక్షుడు మత్తడి సాగర్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీం,కోలన్ పల్లి పాక్స్ చైర్మన్ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీల సంఖ్యను మెరుగుపరిచేందుకు చర్యలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఉపాధిహామీ పథకంలో అర్హులైన కూలీల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు భీమదేవరపల్లి ఎంపిడిఓ వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం, రసూల్‌పల్లి, వీర్లగడ్డ తండా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులు, నర్సరీలను ఎపిఒ కుమారస్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 12వరకు పూర్తయిన ఉపాధిహామీ పనులకు గాను క్షేత్రస్థాయి సిబ్బంది, కూలీలకు వేతనాలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. పనులు చేసిన కూలీలలో ఎవరికైనా జమ కానట్లైతే ఎన్‌ఆర్‌ఇజిఎస్ అధికారులకు తెలియజేయాలన్నారు. కూలీల వివరాలు పరిశీలించి తప్పకుండా వేతనాలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కూలీ సంఖ్యల పెంచడంతో పాటు నర్సరీల నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విడిజిఎస్ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి చేరిక



**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో గణపురం మండల పరిధిలోని ధర్మ రావు పేట గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘం చైర్మన్ ఆకుల రవీందర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అరుదల శంకరయ్య, రైతు మిత్ర సంఘం అధ్యక్షులు చేతి రవీందర్ సదానందం, జాలిరపు రాజయ్య, పాలకుర్తి తిరుపతి, బొల్లం చిన్న మొగిలి తదితరులు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వీడి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు సాయిలు, శంకరయ్య తాళ్లపల్లి భాస్కరరావు, ఆకుల సదానందం, గండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు సిద్దిపేటకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాక



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి:** బిజెపి లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈనెల 25న సిద్దిపేటలో జరిగే ప్రచార సభకు హాజరుకానున్నారు. సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో ఉదయం 12 గంటలకు జరిగే ఎన్నికల ప్రజార సభకు సిద్దిపేట జిల్లా నుండి 30 వేల మంది బిజెపి నాయకులు,కార్యకర్తలు హాజరయ్యేల ఏర్పాట్లు చేస్తున్నారు. మెదక్ లోకసభ బిజెపి రఘునందన్‌రావు బుధవారం సాయంత్రం బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలోని 27మండలాల నుండి 3 వేల మందితో పాటు, మున్సిపల్ పట్టణాల నుండి భారీగా బిజెపి నాయకులు,కార్యకర్తలు తరలించేలా బిజెపి శ్రేణులు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. డిల్లీ నుండి అమిత్‌షా బేగంపేట విమానశ్రయం ఉదయం 11.10గంటలకు చేరుకొని, 11.15 నిమిషాలకు హెలికాప్టర్‌లో బయలుదేరి కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుంటారు. కలెక్టరేట్ నుండి రోడ్డు మార్గానా డిగ్రీ కళాశాల మైదానంలోని సభా ప్రాంగాణానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంట వరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ప్రచారం ముగించుకొని హెలిఫ్యాడ్‌లో 1.10 గంటలకు చేరుకొని అక్కడ నుండి బేగంపేట విమానశ్రయానికి చేరుకొని భువనేశ్వర్ కు ఎన్నికల ప్రచారానికి వెళ్తారని బిజెపి నేత రఘునందన్ రావు తెలిపారు. జిల్లా నుండి బిజెపి నాయకులు పెద్దఎత్తున హాజరై అమిత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# క్షణికావేశంలో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి




**ప్రజాపక్షం/గణపురం:** భార్యతో గొడవపడి క్షణికావేశంలో పురుగుల మందు తాగి భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం గణపురం మండలంలోని కుందూరు పల్లె గ్రామానికి చెందిన అల్లం అయిలయ్య (65) సంవత్సరాలు అనే వ్యక్తి కి ఇద్దరు కుమారులు కలరు. అయిలయ్యా తన భార్యతో కలిసి ఉండగా 21.04.2024 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు భార్యతో గొడవపడి ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రగడమతో 100 పడకల ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడి నుండి మెరుగైన వైద్యచికిత్స కోసం పరకాల సౌందర్య ఆస్పత్రికి తరలించగా 24.04.2024 బుధవారం రోజున మధ్యాహ్నం 1.30 కి చనిపోగా మృతుని కుమారుడు మధుకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఘనపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తెలిపారు.

# సమాజ సేవలో అత్యున్నత స్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** సమాజ సేవలో అత్యున్నత స్థాయికి ఎదిగి తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సివిల్స్‌లో ఐఏఎస్ సాధించిన రఘునాథపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను మానకొండూరు ఎమ్మెల్యే కావంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం హైధరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో ఐఏఎస్ సాధించిన కొయ్యడ ప్రణయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ప్రణయ్ కష్టాలను అధిగమించి కలెక్టర్ స్థాయికి ఎదగడం అభినందించదగ్గ విషయమని అన్నారు. నేటి యువతకు ప్రణయ్ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌టీఎస్ ఆఫీసర్ భారత్ భూషణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఢీ కొట్టిన కారు అక్కడికక్కడే వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరు నాగారం మండలంలోని జీడివాగు ప్రాంతంలో గల కొమరం భీమ్ నగర్ వద్ద మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఇసుక లారీ అడ్డు రావడంతో లారీని తప్పించబోయి అదుపు తప్పి చెట్టును ఢీకొని కారు డ్రైవింగ్ చేస్తున్న సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి మహారాష్ట్రకు చెందిన సర్వైసి సిఐఎస్‌ఎఫ్ లో ప్లంబర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తన స్వగ్రామంలో జరిగే పెళ్లి కార్యక్రమానికి కుటుంబ సమేతంగా బయలుదేరుతుండగా సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మృతుడి భార్య పిల్లలకు సల్ప గాయాలు కావడం జరిగింది. మృతుడు తమ్ముడు బ్రహ్మదేవ్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని మందరోనిపల్లి గ్రామంలో బొడ్రాయి,భూలక్ష్మి మాలక్ష్మి ,పోచమ్మ ప్రతిష్ట కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మందరోనిపల్లి గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు గ్రామ దేవతల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామ దేవత ప్రతాష్టాపనతో కష్టాలు తొలిగి సుఖసంతోషాలు వెల్లివీరుస్తాయాని అయాన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,సంగి రవి,మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, సంపత్‌రావు, రాజేశం, ఉత్సవ కమీటి సభ్యులు పాల్గోన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జ్వాలా ట్రస్ట్



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం లోని పొదుమూరు గ్రామానికి చెందిన అబ్బాస్ వారి భార్య రెహానా వీరి పరిస్థితి చాలా దారుణంగా ఉంది వీరికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఇద్దరు కుమారులు చనిపోవడం జరిగింది. అబ్బాస్ గతంలో డ్రైవర్ గా పనిచేసేవాడు కొంతకాలం క్రితం ఇతనికి పేరలాసిస్ వచ్చి మంచానికే పరిమితం అయ్యాడు ఇతని భార్య కూలీనాలీ చేసి ఇతన్ని పోషించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వీరికి ఒక వారం రోజులు సరిపడా 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు ఒక దాత సహకారంతో ఇవ్వడం జరిగింది. వీరి ఇంటి పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉంది ఇల్లు కూడా సరిగా లేదు గాలిదుమారానికి ఇంటి పై ఉన్న రేకులు కొట్టుకొని పోయాయి వీరు దాతల సహయం కోసం ఎదురుచూస్తున్నారు దయచేసి ఇంకెవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి వీరికి సహకరించవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేష్ రెడ్డి, సయ్యద్ బాబా, అధ్యక్షులు కోడల నరేష్, ప్రధాన కార్యదర్శి మునిగేల రాకేష్, కార్యదర్శి ఆత్మకూరి సతీష్, సభ్యులు రోహిత్ పాల్గొన్నారు.

## గౌడ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కేసముద్రం:** మండలం తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన సమ్మట వెంకన్న గౌడ్ (చైతన్య మెస్) తల్లి సమ్మెట పూలమ్మ గుండె పోటు తో ఇటివల మరణించారు. జిల్లా బాధ్యుల ద్వారా విషయం తెలుకున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ మహబూబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న గౌడ్ తో కలిసి పరామర్శించారు. వెంకన్న తల్లి సమ్మెట పూలమ్మ పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబం ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నరేటి సత్తయ్య, గ్రామ గౌడ పెద్దలు కొముర‌య్య గౌడ్ ,గొర్రె వెంకన్న, మొలుగాని సుధాకర్, తీగల శ్రీను, వల్లాల రాజేందర్ ,వంగ సురేందర్, వంశీ ,వల్లాల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వైద్యులు చట్ట వ్యతిరేకంగా లింగనిర్ధారణ, అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని నెక్కొండ ఎస్ఐ బుధవారం తెలిపారు. నెక్కొండ గ్రామంలో చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ఉపేందర్ హాస్పటల్ డాక్టర్ అయిన బాల్నే పార్దు, చట్ట విరుద్ధంగా అబార్షన్లు చేస్తున్న శ్రీ వెంకటేశ్వర క్లినిక్ డాక్టర్ అయిన గడుదాసు నమస్కారం అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# రహదారి నిర్మాణానికి కావలసిన భూమి వివరాలు అందజేయాలి



**ప్రజాపక్షం/మహా ముత్తారం:** నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమనగర్ వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహా ముత్తారం మండల పరిధిలోని నిమ్మగూడెం భూపాలపల్లి మండల పరిధిలోని ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్అండ్‌బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపుల భూమి అవసరం ఉందని అన్నారు. రెండు వైపుల భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవసరమైన భూ ప్రతిపాదనలతో పాటు రైతుల వివరాలు అందచేయాలని తెలిపారు. ఆర్అండ్‌బి, రెవెన్యూ, కాంట్రాక్టర్ సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. నల్ల గుంట మీనాజీపేట నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి హద్దులు నిర్ణయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో వెనుకంజలో ఆదర్శ పాఠశాల




**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలల ఈ సంవత్సరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలలో ఆదర్శ పాఠశాల వెనుకబడింది. పాఠశాలల్లోని ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో మొత్తం విద్యార్థులు 75 విద్యను అభ్యసించగా 38 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులై 51శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు విద్యనభ్యసించగా 48 మంది ఉత్తీర్ణులై 50శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ రెండో సంవత్సరంలో ఎంపీపీ గ్రూపులో పి సంపత్ 900 మార్కులతో మొదటి ర్యాంక్, పి దివ్య 896, బైపీసీ గ్రూపులో ఈ శిరీష 933 మార్కులతో మొదటి ర్యాంక్, కె నందిని 833 మార్కులతో రెండవ ర్యాంక్, సీఈసీ గ్రూపులో ఎండీ ఆఫ్షీన్ 794 మొదటి ర్యాంక్, సీహెచ్ రాధిక 792 మార్కులతో రెండో ర్యాంక్ సాధించారు. ఆదర్శ పాఠశాల ఇంటర్ మొదటిసంవత్సరంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** ఈ నెల 25వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పారీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు హాజరవుతారని, కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గంలోని జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజల మార్పు కోరుకుంటున్నారని ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగాలత కుటుంబం రాహుల్‌గాంధీ కుటుంబమని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేదల కష్టాలు తెలుసుకున్న మనసున్న నాయకుడు రాహుల్‌గాంధీ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపి అభ్యర్తి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నాగపురి కిరణ్ ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బాధిత కుటుంబాలకు కాంగ్రెస్‌పార్టి రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన షేక్ ఫాజిల్ అనే వ్యక్తి ఆటో డ్రైవర్ కాగా అతని పెద్ద కూతురుకు కడుపులో కణతి రావడం వల్ల గతంలో ఆపరేషన్ జరిగింది. ఆపరేషన్‌కు రూ.2.5లక్షలు ఖర్చు కాగా మళ్లీ కొద్ది రోజుల తర్వాత అదే సమస్య మొదలై కణతి పెరిగడంతో డాక్టర్లు ఆపరేషన్ కోసం రూ.3లక్షలు అవసరం అవుతుందని తెలుపగా వారికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో బచ్చన్నపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా తనవంతుగా రూ.10వేలను వారికి అందించడం జరిగింది. ఆపరేషన్ కోసం తనవంతుగా ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టి కార్యకర్త దేవరకొండ మహేష్‌కు జనగామలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్రగాయం కావడంతో ఆయనను కిరణ్ పరామర్శించి తనవంతుగా రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట ఎంపీటీసీలు పుష్ప బాలకిషన్, అల్వాల రాధ ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మచారి, ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, బందారం క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, రమేష్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న బిజెపి ఎంపి అభ్యర్థి సీతారాంనాయక్



**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ బుధవారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఒద్దిరాజు రామచంద్రరావు, నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కంబంపాటి పుల్లారావు, నర్సంపేట పట్టణ ఇన్‌చార్జి గుడిపూడి రాధాకృష్ణ, ఖానాపూర్ మండలాధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, మాజీ పట్టణాధ్యక్షులు జగన్, మండల కార్యదర్శి బూడిద ముకేశ్, గిరిజన మోర్చా మండలాధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన ద్విచక్ర వాహనం



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రంలో గుండ్రపల్లి గ్రామానికి చెందిన గడ్డల అఖిల్, లాక శివలు ద్విచక్ర వాహనంపై వారి స్వగ్రామం గుండ్రపల్లి వెళుతున్న క్రమంలో నెక్కొండ మండల కేంద్రంలోని గుండ్రపల్లి రోడ్డులో అదుపుతప్పి పక్కనే ఉన్న గోడను ఢీకొట్టడంతో తీవ్రమైన గాయాలతో పడిపోయారు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## వివాహానికి ఆర్థికసాయం అందించిన జడ్‌పిటిసి



**ప్రజాపక్షం/శివ్వంపేట:** మండలంలోని చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన పానుగంటి పెంటయ్య కూతురు వివాహానికి బుధవారం జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు నశిరోద్దీన్, ఎంపీటీసీ నువ్వుల దశరథ, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు చేతులమీదుగా అందజేయడం జరిగినది. అడిగిన వెంటనే కాదనకుండా పానుగంటి పెంటయ్య కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించిన జడ్పీటీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాపయ్య చారి, పట్నం శ్రీనివాస్, లింగం మణి గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్గడ్:** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ పరమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ వేద పండితుల మంత్రోచ్చాల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అవాహక దేవతా పూజలు. పూర్ణాహుతి ఎవరు వాళ్ళ హోమములు నిర్వహించి అశేష భక్త జన సంద్రోహంల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్య కమిటీ సభ్యులు ఎవరికి ఎలాంటి ఆటంకాలు కలవకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ధ్వజస్తంభ ప్రతిష్టలు ప్రతి ఇంటి నుండి నవధాన్యాలు ముత్యం పగడం బంగారు పిసర వంటివి అందులో వేసి స్వామివారిని వేడుకున్నారు అనంత రం పూర్ణాహుతి కుంబాభిషేకం కనుల పండగ శివకార్యానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మంచాల ఎల్లయ్య, అన్నబాయిన బిక్షపతి, కన్న సోమశేఖర్, నర్సింహం, యాకయ్య, బైరీ రవి, సోమేశ్వర్, రమేష్, కృష్ణ, దాసు, రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ బహిరంగ సభకు స్థల పరిశీలన



ప్రజాపక్షం/అల్లాదుర్గం: దేశంలో 17వ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 30వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ వేదిక స్థలం పరిశీలించిన ఎంపీ బీబీ పాటిల్ జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థిల గెలుపు కోసం ప్రధాని పాల్గొనే సభా స్థలం కోసం,అల్లాదుర్గం ఐబి చౌరస్తా జాతీయ రహదారి ప్రక్కన సభ వేదిక, పార్కింగ్, సభ ప్రాంగణం కొరకు అనువైన స్థల పరిశీలన నాయకులను, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం, రాములు, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి ఉన్నారు.

## రోడ్డుపై మురికి నీరు... పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/అల్లాదుర్గం:అల్లాదుర్గం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మూడు రోజుల నుండి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు పట్టించుకోని పంచాయతీ అధికారులు రోడ్డుపై ప్రవహిస్తున్న మొరికి నీటితో బస్టాండ్ ఆవరణలో ఉన్న దుకాణ్దారులకు వచ్చిపోయే ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఏర్పడిందని దుర్వాసన భరించలేమని స్థానికుల ఆరోపించారు. బేతాళ స్వామి జాతర ఉన్నందున ఈ రోడ్డుపై ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఉంటుందని ఈ మురికి నీటి దుర్వాసనతో అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆరోపించారు. స్థానిక పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## కేంద్రంలో మరోసారి మోడీ అధికారం చేపట్టడం ఖాయం



ప్రజాపక్షం/గజ్వేల్: కేంద్రంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు పేర్కొన్నారు. వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను సన్మానించిన సందర్భంగా మాట్లాడారు. దేశంలో శాంతి, సుస్థిరత బిజెపితోనే సాధ్యపడుతుందని, అధికారం కోసం జట్టు కట్టిన ఇండియా కూటమితో కష్టాలు తప్పవని స్పష్టం చేశారు. దేశంలో అవినీతి రహిత పాలన అందించిన బిజెపి పేద వర్గాలకు చేరువైందని, మతపరమైన రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని చెప్పారు. మెదక్ పార్లమెంటు స్థానాన్ని బిజెపి ఖాతాలో వేసి ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, నాయకులు ప్రసాదరావు, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, కుడిక్యాల రాములు పాల్గొన్నారు.

## హంస మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/గజ్వేల్: ఆరోగ్యకర సమాజ నిర్మాణం కోసం హంస మెడికల్ కళాశాల, పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులు అందజేస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో రోగులు, చిరు వ్యాపారులకు ఉచిత వైద్యం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్యం అత్యంత శ్రేయస్కరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా వయస్సుతో సంబంధం లేకుండా వ్యాధులు, వివిధ రకాల రుగ్మతలు వస్తుండగా, హోమియో వైద్యంతో నయం కావచ్చని చెప్పారు. ప్రాచీన కాలంలో హోమియో వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉండగా, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి నష్టపోతున్న రోగులు సైతం హోమియో వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం పొందుతున్నట్లు వివరించారు.

# శ్రీదత్తాత్రేయ మహాస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం గూడూరు శ్రీగురుపీఠంలో బుధవారం మరో చారిత్రాత్మక ఘట్టం ముగిసింది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీగురుపీఠం ప్రాంగణంలోని బాలలయంలో శ్రీదత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయినాథుని విగ్రహ ప్రతిష్ట వేడుకలను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య, స్వామి వారి భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు ఆధ్వర్యంలో నాగారం శ్రీసాయిదర్బార్ భక్తబృందం షిడీ సాయినాథుని భజన సంకీర్తనలు కొనసాగించారు.

పరమ పవిత్రమైన విగ్రహ ప్రతిష్ట వేడుకలకు దత్త స్వరూపులు,బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమపీఠాధిపతి శ్రీఅవదూత గిరి మహారాజ్ ముఖ్య అతిథిగా గూడూరు శ్రీగురుపీఠంలో తన పాదచరణాలను మోపి స్వామి వారి స్వకార్యంలో పాల్గొని, దత్తాత్రేయ స్వామి భక్తులకు ప్రవచనాలను బోధించారు. శ్రీఅవదూత గిరిమహారాజ్ స్వామిని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు ఘనంగా సన్మానించారు. 84 లక్షల జీవుల అనంతరం మనకు భగవంతుడు మానవజన్మను ఇవ్వడం జరుగుతుందని, మానవ జన్మను సార్థకతం చేసుకోవాలంటే సాటిమనిషికి సహాయం అందించడమే కాకుండా వారికి ప్రేమను పంచాలని శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ అన్నారు. ప్రతిఒక్కరు కూడ భగవంతుడు చూపిన సన్మార్గంలో నడవాలని ఆయన సూచించారు. శ్రీదత్తాత్రేయ మహాస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గూడూరు గ్రామంలో జరిగినాదంటే, ఇక్కడ ప్రాంతమంతా పాడి పంటలు, సుఖసంతోషాలతో విరాజిల్లబోతోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త, ట్రస్ట్ సభ్యులు శాస్త్రల పురుషోత్తం శర్మ, ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగొని సూర్యకుమార్ గౌడ్ దంపతులు, మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ దంపతులు, రాజ్యం బిక్షపతి యాదవ్, నోముల హన్మంత్ గుప్త, గొల్ల యాదగిరి, మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,జంగం వెంకటేష్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతరి రమేష్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,కుమ్మరి హన్మంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్, అక్కమొల్ల మైసయ్య యాదవ్, బాసంపల్లి పోచగౌడ్, కములయ్యగారి అర్జున్, సత్యనారాయణ గౌడ్, భాస్కర్, కొత్తకుమ్మరి ప్రవీణ్, కొండల్, బగలాముఖీ శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, దత్తు శర్మ, పాల్గొన్నారు.

# వైభవంగా బొడ్రాయి,దుర్గమ్మ ప్రతిష్టోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/అక్కన్నపేట: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బుధవారం బొడ్రాయి, దుర్గమాత ప్రతిష్ఠోత్సవ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ఎంపిటిసి పెసరు సాంబరాజు నేతృత్వంలో కుల సంఘాల పెద్ద మనుషులు, ఉత్సవ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభించారు. ఈ నెల 29 వరకు జరిగే బొడ్రాయి, దుర్గమాత ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో మొదటి రోజు వేద పండితులు నాగిళ్ళ శరత్ కుమార్ శర్మ, తాంత్ర నాగేంద్ర శర్మ, నాగిళ్ళ పవన్ శర్మ తమ వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ గణపతి పూజ, జలాధివాసం, గోపూజ నిర్వహించారు. గ్రామస్థులందరూ విశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల పెద్దమనుషులు, ఉత్సవ కమిటి భాద్యులు జీళ్ళ ఓదయ్య, కాశబోయిన సమ్మయ్య, జాగీరు రవీందర్, కందుల శ్రీనివాస్‌రెడ్డి, కందుల రాంరెడ్డి, కాశబోయిన ఎల్లయ్య, గంగారపు రాజు, తాళ్లపల్లి మల్లేషం, పీరెళ్ల లింగమూర్తి, సూరంపెల్లి మల్లయ్య, మిట్టపెళ్లి సత్యనారాయణ, చెవ్వుల సదయ్య, ముద్రబోయిన కొంరయ్య, మిట్టపెల్లి సాంబరాజు, బొడిగం రాజిరెడ్డి, నక్క రాజు, గొట్టె సంపత్, పొడిశెట్టి కుమారస్వామి, నారదాసు ఈశ్వర్, పెసరు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు రోడ్ షోను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/కౌడిపల్లి: ఈనెల 25న నిర్వహించే కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీల మధు నిర్వహించే రోడ్ షో ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీళ్ల మధు ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలంలో రోడ్ షో నిర్వహిస్తున్నారని రోడ్ షో ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో నీలం మధు అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా మండల పార్టీ ఉపాధ్యక్షులు బూరిగారి రఘు మాజీ ఎంపీపీ యాద గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాషా, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శ్రీనివాస్ గౌడ్, భుజంపేట్ మాజీ సర్పంచ్ యాదా గౌడ్ పామ్ శేఖర్, పార్టీ కార్యదర్శి,ప్రవీణ్ రెడ్డి, కుట్లపల్లి పార్టీ అధ్యక్షులు కిరణ్ గౌడ్, యాద గౌడ్, బాలా గౌడ్, కృష్ణ, మల్లేశం, ఆంజనేయులు, మధుసూదన్‌రెడ్డి, రాజు రమేష్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ప్రత్యామ్నాయం చూపండి



ప్రజాపక్షం/నెక్కొండ: రైల్వే అధికారులు రైల్వే లైన్ల స్టేషన్ల ఆధునీకరణ పేరుతో ఈ నెల 28 నుండి నెల రోజుల పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నెక్కొండలో ఆపకుండా హాల్టింగ్ రద్దు చేయడం సమంజసం కాదని నెక్కొండ మండలం నుండి చుట్టు 8 మండలాల ద్వారా వేలాది మంది నిత్యం రాకపోకలు ఈ రైల్వే స్టేషన్ నుండి కొనసాగిస్తారని, వరంగల్ జిల్లాలోని అతి పెద్ద రైల్వే స్టేషన్‌గా పేరు గొప్ప తప్పా వసతులు లేమితో కొత్త కొత్త రైళ్ల హాల్టింగ్ లేమితో ఇప్పటికే ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నెక్కొండ రైల్వే అవేర్‌నెస్ ఫోరం సభ్యులు బుధవారం స్టేషన్ మాస్టర్‌కు ఒక వినతిపత్రం అందించారు. ప్రస్తుతం నెక్కొండలో ఆగుతున్న ఇంటర్‌సిటీ గోల్కొండ కృష్ణ 3 ఎక్స్‌ప్రెస్‌లను హాల్టింగ్‌లు నెల రోజులు నిలిపివేయడం జరుగుతున్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారన్నారు. రైల్వే జీఎం డిఆర్‌ఎంలకు స్టేషన్ మాస్టర్ ద్వారా మా లేఖ కాపీలను పంపించాలని వారు స్టేషన్ మాస్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకటనారాయణ, మెట్టు నరసింహారెడ్డి, నేతుల సారంగపాణి, తాళ్లూరి తిరుపతి, భూపతి వీరన్న, పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, తాటిపల్లి శివకుమార్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, చల్లా నాగిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఐపిఎల్ టికెట్ల కుంభకోణంపై ఉన్నత స్థాయి విచారణ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)
ఐపిఎల్‌ మ్యాచ్‌లను నిర్వహించమని, టికెట్ల అమ్మకంలో అవినీతిజరిగిందని ఆరోపణలు వచ్చాయన్నారు. ఏప్రిల్ 25న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రాయల్ చాలెంజర్స్ మధ్య ఐపిఎల్ మ్యాచ్ జరుగనుందన్నారు. గత శుక్రవారం హెచ్‌సిఏ బోర్డ్ మ్యాచ్ కోసం 36వేలటికెట్లను అమ్మకానికి పెట్టిందన్నారు. అమ్మకానికి పెట్టిన నిమిషాల్లోనే టికెట్లు అయిపోయాయని ప్రశ్నించారు. ఈ అవినీతిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సుమన్, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సాటి మనిషికి సహాయం చేయడమే భగవంతుని సేవ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సాటి మనిషి కి సహాయం చేయడమే భగవంతుని అన్నింటికన్నా ఇష్టమైన సేవ అని, సహాయం కావలసిన వారిని గుర్తించి సహకరించాలని సత్యసాయిసేవాసమితి కురవి మండలకన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్




అన్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో శ్రీసత్య సాయిసేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరాధన ఉత్సవాల్లో భాగంగా నారాయణసేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కురవిలోని శ్రీవీరభద్రస్వామివారి దేవాలయం వద్ద సుమారు 150 మందికి పులిహోర, పండ్లు,మజ్జిగప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి తిరుమలరావు, లక్ష్మి, యశ్వంత్, కర్నాటి మోహన్ రావు, నాగమణి, సరిత, నవ్య, స్వరూప,మల్లేశ్వరి, మంజుల, రమాదేవి,లలిత, సాయి, వేమిశెట్టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో సీపీఎం పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న తనను ఎంపీగా గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట, బచ్చన్నపేట, గోపాల్‌నగర్, కొడవటూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాలలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటి సభ్యులు విజేందర్, జోగు ప్రకాశ్, నాయకులు బొట్ల శేఖర్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు యాటాల సోమన్న, మండల కమిటి సభ్యులు మినలాపురం ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, రామగల్ల అశోక్, అన్నబోయిన శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, బలరాములు, అన్నబోయిన రాజు, పర్వతం నర్సింహులు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండల కేంద్రంలో బిజెపి ప్రచారం



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు కోసం మండల కేంద్రమైన కౌడిపల్లి లో బుధవారం రోజున మండల బిజెపి అధ్యక్షుడు రాకేష్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం తధ్యమన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావు, భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బెస్తశాఖయ్య, షేకులు యాదవ్, కృష్ణ, రాజు, నర్సింలు, శాగారాజు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### సి-విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదులపై అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చని, సివిజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, అలాగే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు ఫిర్యాదులు చేయొచ్చనని ఓటర్లుకు అవగాహన కల్పించాలని తెలిపారు.గురువారంతో నామినేషన్ ప్రక్రియ ముగుస్తున్న తరుణంలో నియోజకవర్గంలో నిర్వహించే సభలు సమావేశాలకు సంబంధించిన ఖర్చుల వివరాలు అభ్యర్థి ఖాతాలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రచార కార్యక్రమాలకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని, ముందు ఏ పార్టీ అభ్యర్థి తరపున దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి చేస్తామని అన్నారు. సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు అనుమతి లేదన్నారు.ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు అలాగే పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహణకు అనుమతి లేదని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు తమ అభ్యర్థి గురించి కరపత్రాలు, గోడ పత్రిలు, ప్రకటనలు, లోకల్



ఛానళ్లు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం కొరకు ముందుగానే ఎంసిఎంసి ద్వారా అనుమతి పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ మంగిలాల్, బిఆర్ఎస్ నుండి సీహెచ్.ప్రవీణ్, అమ్ ఆద్మీ నుండి కె.సాయి తేజ, కాంగ్రెస్ నుండి కె వి అశోక్, జనసేన నుండి సనత్, టిడిపి నుండి పాల్గుణరావు పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందరాదని ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఫుడ్ అండ్ సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ లతో కలిసి రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ డీసీసీ అధికారులు, డీసీఎంలు, ఏపీఎంలు, సీఈవోలు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 7వేల ధాన్యం కొనుగోళు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందని అంతేగాకుండా ఇప్పటివరకు 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని రైతుల ఎలాంటి ఆందోళన చెందొద్దని తడిసిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ధాన్యం విక్రయాలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడారు. అదేవిధంగా అన్ని కొనుగోలు కేంద్రాల ఏపీఎం, డీఈఎం,సీఈవోలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అంతకుముందు జిల్లాలోని పెంబర్తి, లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ సందర్శించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఈ భాస్కర్ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ శాఖ అధికారి నరేంద్ర, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెస్తాం

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడంతోపాటు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీంల మధును భారీ మెజార్టీతో గెలిపిద్దామని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ రాష్ట్రంలో పేదలకు మెరుగైన పాలన అందిస్తూ వారికి చేరువైందని స్పష్టం చేశారు. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ లకు హామీ ఇవ్వగా, కేవలం 100 రోజుల్లోనే ఐదు పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దక్కించుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఆగస్టు 15వ తేదీ లోపు పంట రుణమాఫీ వర్తింపజేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుందని



అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుందని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని, ఇందిరమ్మ పాలన కోసం సీఎం రేవంత్ రెడ్డికి అండగా ఉండి ప్రతి ఒక్కరూ ఆదరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, నేతలు నాయిని యాదగిరి, గోపాలరావు, మతీన్, సుభాష్ చంద్రబోస్, మద్దూరి మల్లారెడ్డి, సర్దార్ ఖాన్, జగ్గయ్య గారి శేఖర్, శివారెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు,మోచి ప్రభాకర్, మల్యాల భద్రయ్య గుప్త తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మావోయిస్టులకు ఘన నివాళి

**ప్రజాపక్షం/చిట్యాల:** ఇటీవల చత్తీస్గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలోని చోటే బెటీయా అడవి ప్రాంతంలో కేంద్ర బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పులో ఎన్ కౌంటరై నేలకొరిగిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన26 ఏండ్ల అజ్ఞాత పీపుల్స్ వార్ అగ్రనేత సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకర్ రావు ఆయన సతీమణి సుమన ఆలియాస్ రజిత దంపతుల స్వగ్రామమైన చల్లగరిగలో బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశువు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు ఎన్కౌంటర్లో మృతి చెందిన సిరిపెల్లి సుధాకర్ దంపతుల చిత్రపటాలకు పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించి, అమరుని తల్లి రాజపోచమ్మను పరామర్శించి ఆ వృద్ధురాలిని గుండెలకు హత్తుకుని మనో ధైర్యనివ్వగా ఆ ముసలి తల్లి బోరున విలపించింది



చలించి పోయిన హృదయాలతో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ అకుటుంబాన్ని ఆదుకుంటామని ఓదార్పునిచ్చారు.వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాటంలో భాగంగా ఎదురు కాల్పుల్లో మృతి చెందిన సుధాకర్ కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, టేశీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పకృతి వనాలు ఎండుతుంటే చోద్యంగా చూస్తున్న అధికారులు

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో 25 గ్రామ పంచాయితీ లలో పల్లె పకృతి వనాలు ఒక్కప్పుడు పచ్చదనంతో కలకల గా కనిపించిన ఇప్పుడు మాత్రం వెలవెల బోయింది పల్లె పకృతి వనాలు ఎండుతుంటే చోద్యంగా చూస్తున్న అధికారులు పట్టించుకునే వారే కరువయ్యారు. పట్టణాలలో పచ్చధనం పార్కులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తాయి. వాటికీ దిటుగా పల్లెలలో పార్కులు ఉండాలని మంచి ఉద్దేశంతో హరితహారంలో భాగంగా గత ప్రభుత్వం పల్లె పకృతి వనాలు ఏర్పాటు చేసింది దానికి విలువైన భూమిని కేటాయించి నీటి కోసం బోర్ పైపు లైన్ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు వాటిని సంరక్షించడానికి ప్రతిరోజు ఇద్దరు చొప్పున కూలీలు పకృతి వనం చుట్టూ సిమెంట్ పోల్స్ పెన్సింగ్ పల్లె పకృతి వనం అని కనపడటానికి పెద్ద ఐరన్ బోర్డు గెట్ లు భారీ ఖర్చు తో ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీ కి ఒక పల్లె పకృతి వనాన్ని కేటాయిస్తూ నిధులు విడుదల చేసింది. తెలంగాణ అంతటా వీటికి అయ్యే ఖర్చు లెక్కేస్తే అంతా ఇంత కాదు మొత్తం కేంద్రం నిధులు విడుదల చేసింది వాటిని గ్రామ పంచాయతీ కి అప్పాజెప్పింది. గామ పంచాయితీ అధికారుల తప్పిదామా తెలంగాణ ప్రభుత్వం తప్పిదమా నీళ్లు లేకనా నిధులు లేకనా కూలీలు లేకనా వాటిని చూసుకునే అధికారి లేకనా తప్పిదం ఎవ్వరిది మండలంలో అన్ని గ్రామ




పంచాయతీలలో ఇదే పరిస్థితి పకృతి వానలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పల్లె పకృతి వనాలు పచ్చగా ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.